క్లుప్తంగా

సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం



చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

కంగ్టి(నారాయణఖేడ్): సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరంలాంటిదని ఖేడ్ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి తెలిపారు. మండలంలోని లబ్ధిదారులకు గురువారం ఆయన చెక్కులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల రైతు సమన్వయకర్త కోట ఆంజనేయులు, రాజుపటేల్, వెంకట్‌రెడ్డి, అంబాజీ తదితరులు పాల్గొన్నారు.

డ్రైనేజీ సమస్య పరిష్కారానికి కృషి



సమస్యను పరిశీలిస్తున్న కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి

రామచంద్రాపురం(పటాన్‌చెరు): డ్రైనేజీ సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని భారతి నగర్ డివిజన్ కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి తెలిపారు. గురువారం ఎల్‌ఐజీ కాలనీలోని వార్డు కార్యాలయంలో ఇంజినీరింగ్ అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. అనంతరం బొంబాయి కాలనీ కమాన్ వద్ద డ్రైనేజీ సమస్యను ఆమె పరిశీలించారు. వెంటనే సమస్య పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆదర్శ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలో సంక్రాంతి సంబరాలు



సంక్రాంతి సంబరాల్లో ఉపాధ్యాయులు

రామచంద్రాపురం(పటాన్‌చెరు): బిహెచ్‌ఈఎల్‌లోని జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలలో గురువారం సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు, విద్యార్థినీలు రంగురంగుల ముగ్గులు వేశారు. విద్యార్థులు గాలిపటాలను ఎగురవేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ సంక్రాంతి పండుగ విశిష్టతను విద్యార్థులకు తెలియజేసేందుకు ఈ వేడుక నిర్వహించినట్లు తెలిపారు.

ముగిసిన క్రీడలు



విజేతలకు బహుమతులు అందజేస్తున్న కాటా సుధా

జిన్నారం(పటాన్‌చెరు): బొల్లారం మున్సిపల్ పరిధిలోని లక్ష్మీనగర్‌లో కౌన్సిలర్ సంతోష సహకారంతో సంక్రాంతి సందర్భంగా నిర్వహించిన పోటీలు గురువారం ముగిశాయి. ఈ పోటీల్లో గెలుపొందిన వారికి కాంగ్రెస్ జిల్లా మహిళా అధ్యక్షురాలు కాటా సుధా బహుమతులను అందించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ యువతి, యువతులు క్రీడల్లో రాణించాలన్నారు.

పాఠశాలకు కుర్చీలు అందజేత

జిన్నారం(పటాన్‌చెరు): బీఆర్ఎస్ యువజన నేత గూడెం మధుసూదన్‌రెడ్డి జన్మదినం సందర్భంగా దోమడుగు ప్రభుత్వ పాఠశాలకు సర్పంచ్ రాజశేఖర్ గురువారం కుర్చీలను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన సొంత నిధులతో పాఠశాలకు కుర్చీలు అందిస్తున్నట్టు చెప్పారు.

కాశీనాథ్ ఆలయంలో ఎమ్మెల్యే పూజలు



స్వామి వారిని దర్శించుకుంటున్న ఎమ్మెల్యే

న్యాల్‌కల్(జహీరాబాద్): శ్రీ కాశీనాథ్ స్వామి ఆలయంలో గురువారం జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్‌రావు పూజలు నిర్వహించారు. బీఆర్ఎస్ నాయకులు చంద్రప్ప తదితరులు స్వాగతం పలికారు. ఆయన వెంట ఉమాకాంత్ పాటిల్, రాజ్‌కుమార్, పెంటారెడ్డి, ప్రవీణ్‌కుమార్ తదితరులు ఉన్నారు.

ఘనంగా వివేకానంద జయంతి



జయంతి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి, నాయకులు

నారాయణఖేడ్: మున్సిపల్ కార్యాలయం ఆవరణలోని వివేకానందుడి విగ్రహానికి ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివేకానందుడు యువతకు స్ఫూర్తిప్రదాత అని అన్నారు. మున్సిపల్ వైస్ చైర్మన్ పరశురాం, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ విజయ్‌బుజ్జి, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు నగేష్, నాయకులు గోపాల్, శేఖర్, గౌస్ చిస్తి, సీడీపీవో సుజాత పాల్గొన్నారు. తపస్ ఆధ్వర్యంలో నిర్వహించిన జయంతిలో మల్లికార్జున్, వినయ్, జగదీశ్వర్, లక్ష్మణ్, ఓంబసవ, రాజయ్య పాల్గొన్నారు. సరస్వతీ శిశుమందిర్‌లో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు మునిగాల మాణిక్ ప్రభు, ప్రబంధకారిణి బాధ్యులు అర్థం చంద్రశేఖర్, ప్రధానా చార్యులు సంజీవరెడ్డి పాల్గొన్నారు.

కల్హేర్(నారాయణఖేడ్): కల్హేర్, సిర్గాపూర్‌లో సేవ భారతి యూత్ ఆధ్వర్యంలో వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సేవ భారతి యూత్ అధ్యక్షుడు అనిల్‌కుమార్, ప్రధాన కార్యదర్శి జక్కపల్లి శ్రీనివాస్, టీచర్లు శైలజ కులకర్ణి, మోహన్, పాల్గొన్నారు.

జిన్నారం(పటాన్‌చెరు): స్వామి వివేకానంద జయంతి సందర్భంగా గురువారం జిన్నారం మండలంలోని వావిలాల గ్రామంలో వివేకాంద విగ్రహానికి ఎంపీపీ రవీందర్‌గౌడ్, యువజన సంఘం భవనం వద్ద ఎంపీటీసీ సభ్యుడు వెంకటేశంగౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

సంగారెడ్డి మున్సిపాలిటీ: హెల్పింగ్ హ్యాండ్స్ యూత్ స్థానిక ఐబి వద్ద యూత్ అధ్యక్షుడు వివేకనంద విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు సాయి బాష ఆధ్వర్యంలో సంగారెడ్డి ఐబీ వద్ద స్వామి వివేకానంద విగ్రహనికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో జరిగిన కార్య క్రమంలో అధ్యక్ష, కార్యదర్శులు శ్రీనివాస్, చంద్ర శేకర్‌లు పాల్గొన్నారు. సంగారెడ్డి జిల్లా ముదిరాజ్ మహాసభ కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు పులిమామిడి రాజు జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు గదీఖాన విజయ్ భాస్కర్, జిల్లా కోశదీకరి చాపల హనుమంత్, జిల్లా ఆర్గానిసర్ సుధాకర్, సంగారెడ్డి కన్వీనర్ యాదగిరి పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వివేకానంద జయంతి వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో లాడే మల్లేశం, వెంకట్వేశం, రాములు, పాల్గొన్నారు.

కొండాపూర్(సంగారెడ్డి): తారా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్, అర్థశాస్త్ర విభాగం, ఈడీసీ ఆధ్వర్యంలో వివేకానంద జయంతి వేడుకలను నిర్వహించారు. స్టూడెంట్ ఫర్ డెవలప్‌మెంట్ రాష్ట్ర కన్వీనర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ యువతకు స్ఫూర్తి ప్రదాత, మార్గదర్శకుడు అని తెలిపారు.

హత్నూర(సంగారెడ్డి): హత్నూర మండలంలో ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ స్వామి వివేకానంద దేశానికి చేసిన సేవలు కొనియాడారు.

రామచంద్రాపురం(పటాన్‌చెరు): పట్టణంలోని బాల విహార్ పార్క్ వద్ద ఉన్న స్వామి వివేకానంద విగ్రహానికి స్థానిక కార్పొరేటర్ బూరుగడ్డ పుష్ప నగేష్ పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ అంజయ్య యాదవ్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు ఆలూరి గోవింద్, సీనియర్ నాయకులు బూరుగడ్డ నగేష్, ఆదర్శ్ రెడ్డి, పరమేష్ యాదవ్, మల్లేష్ పాల్గొన్నారు.

కొండాపూర్(సంగారెడ్డి): విద్యార్థులు తమ లక్ష్యాలను అనుగుణంగా విద్యాభోదన సాగించాలని మాజీ ఇంటర్మీడియట్ బోర్డు ఆఫ్ కమిషనర్ చక్రపాణి సూచించారు.

పటాన్‌చెరు: సనాతన ధర్మాన్ని యావత్ ప్రపంచానికి చాటిచెప్పిన మహనీయుడు స్వామి వివేకానంద అని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. పటాన్‌చెరు పట్టణంలోని ఆయన కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. పటాన్‌చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్ కుమార్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు దశరథ రెడ్డి, వెంకట్ రెడ్డి, పాల్గొన్నారు.

జోగిపేట(అందోల్): జోగిపేటలో బీజేపీ, విశ్వహిందూ పరిషత్, అనుబంధ సంఘాలు ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. స్థానిక క్లాక్ టవర్, అంబేడ్కర్ విగ్రహం, హనుమాన్ చౌరస్తా, బసవేశ్వర విగ్రహం, మీదుగా అందుల్ వరకు ర్యాలీ చేపట్టారు. బీజేపీ జిల్లా నాయకులు ప్రభాకర్ గౌడ్, సుమన్, సతీష్, విశ్వహిందూ పరిషత్ నాయకులు కరుణేశ్వర్, రామకష్ట, వినీత్, తదితరులు పాల్గొన్నారు. మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ డిబి నాగభూషణం, బీఆర్ఎస్ మాజీ అధ్యక్షుడు వెంకటేశం, నాయకులు సుధాకర్ గౌడ్, దళిత సంఘం నాయకులు మోహన్ నివాళులర్పించారు.

న్యాల్‌కల్(జహీరాబాద్): న్యాల్‌కల్, హద్నూర్, గంగ్వార్, రేజింతల్ తదితర గ్రామాల్లో వివేకాందనుడి జయంతి ఉత్సవాలను నిర్వహించారు. వీహెచ్‌పీ, భజరంగళ్, వివేకానంద యూత్ అసోషియేషన్ సభ్యులు ఆనందేశ్వర్, బస్వరాజ్, నవీన్‌కుమార్, నరేష్ తదితరులు పూల మాలలు వేసి ప్రత్యేక పూజలు చేశారు.

సదాశివపేట రూరల్ (సంగారెడ్డి): ప్రపంచ దేశాలను తన ప్రసంగాలతో ఆలోచింప చేసిన స్వామి వివేకానందున్ని యువత స్ఫూర్తిగా తీసుకోవాలని హుజూరాబాద్ ఎమ్మెల్యే, రాష్ట్ర నాయకులు ఈటెల రాజేందర్ అన్నారు. పెద్దాపూర్ గ్రామంలోని వివేకానంద స్వామి విగ్రహానికి ఆయన పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శ్రీనివాస్, నాయకులు శివరాజ్ పాటిల్, సామెల్, ప్రకాష్, రాములు, సత్యనారాయణ పాల్గొన్నారు.

పటాన్‌చెరు టౌన్: పశంసలు పొందిన మహోన్నత వ్యక్తి స్వామి వివేకనంద అని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నీలం మధు ముదిరాజ్ అన్నారు. చిట్కుల్ గ్రామంలో ఆయన విగ్రహానికి పూలమాలసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ విష్ణువర్ధన్ రెడ్డి, వార్డు సభ్యులు దుర్గయ్య, బుజంగం, పీసీఎస్ చైర్మన్ నారాయణరెడ్డి, ఎంపీటీసీ నరేందర్ రెడ్డి, మాజీ ఎంపీపీ శ్రీశైలం, మాజీ సర్పంచ్ చిన్న రాములు పాల్గొన్నారు.

పటాన్‌చెరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో స్వామివివేకనంద జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ రాజేంద్ర ప్రసాద్ మాట్లాడారు. స్వామివివేకనంద జయంతి వేడుకలను ఎండీఆర్ పౌండేషన్ సభ్యులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎండీఆర్ పౌండేషన్ సలహాదారుడు పృథ్వీరాజ్, పౌండేషన్ అధ్యక్షుడు మధు, సభ్యులు పాల్గొన్నారు.

ఇస్నాపూర్‌లో బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడీల శ్రీకాంత్ గౌడ్ ఆధ్వర్యంలో వివేకనంద జయంతి వేడుకలు నిర్వహించారు.



నారాయణఖేడ్‌లో: నివాళ్లర్పిస్తున్న ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి



న్యాల్‌కల్‌లో వివేకాందుడి విగ్రహానికి పూల మాలలు వేస్తున్న యూత్ నాయకులు



జిన్నారం: వావిలాలలో వివేకాందుడి విగ్రహం వద్ద ఎంపీపీ రవీందర్‌గౌడ్ తదితరులు



జయంతి సందర్భంగా జోగిపేటలో ర్యాలీ దృశ్యం

ఉత్సాహంగా సంక్రాంతి ముగ్గుల పోటీలు



ముగ్గులు వేస్తున్న విద్యార్థినులు

సదాశివపేట(సంగారెడ్డి): పట్టణంలోని శ్రీసత్య సాయి, సెయింట్ అంథోనిస్ పాఠశాలల్లో గురువారం సంక్రాంతి సంబరాలు అంబరాన్నంటాయి. ముగ్గుల పోటీలు, బోగిమంటలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఘనంగ నిర్వహించారు. పాఠశాలల్లో చిన్నారులకు బోగిపండ్లు పోసే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో ఉపాధ్యాయులు నల్లోల్ల జయమ్మ, సంధ్యరాణి, శ్రీదేవి, సాయికుమార్, ఫరీజా, పూర్ణిమ, జ్యోతి, కల్పన పాల్గొన్నారు.

భూములను కాపాడండి

తహసీల్దార్‌ను కోరిన రైతులు

జిన్నారం(పటాన్‌చెరు): తాము సేద్యం చేస్తున్న భూములను కాపాడాలని గడ్డపోతారం, అల్లీనగర్ రైతులు తహసీల్దార్‌ను వినతిపత్రంలో కోరారు. ఈ సందర్భంగా గురువారం వారు విలేకరుల సమావేశంలో మాట్లాడారు. 40ఏళ్లుగా తాము సాగు చేసుకుంటున్న భూముల్లో గుర్తుతెలియని వ్యక్తులు కబ్జా చేయాలని యత్నిస్తున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. అల్లీనగర్‌లోని 79సర్వేనంబర్‌లో సుమారు 100మంది వరకు పంటలను సాగు చేసుకుంటున్నామన్నారు. ఉన్నతాధికారులు ఈ విషయంలో చర్యలు తీసుకోవాలని వారు కోరారు.

శ్రీశైల మహా క్షేత్రానికి పాదయాత్ర

ఝరాసంగం(జహీరాబాద్): శ్రీశైలం మహా క్షేత్రానికి ఝరాసంగం నుంచి పాదయాత్రగా బయలుదేరారు. గురువారం కేతకి సంగమేశ్వర, చీలపల్లి మల్లయ్యగిరి ఆశ్రమంలో స్వామివార్లకు ప్రత్యేక పూజలు చేసి భజనలు చేసుకుంటూ బయలుదేరారు. జహీరాబాద్ నియోజకవర్గంలోని వివిధ గ్రామాల నుంచి సుమారు 40 మంది భక్తులు పాదయాత్రగా బయలుదేరారు. పీఠాధిపతులు వీరేశ్వర శివాచార్య స్వామి, బసవలింగ అవధూత గిరి మహారాజ్,నిర్వాహకులు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

◆ **శివస్వాములకు బియ్యం పంపిణీ**

జోగిపేట(అందోల్): శివస్వాములకు పట్టణ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు పి.శివశేఖర్ బియ్యం, కిరాణం సామగ్రిని గురువారం అందజేశారు. శివ దీక్ష సమయంలో శ్రీ రాజరాజేశ్వర దేవాలయంలో దీక్ష చేసిన స్వాములకు భోజన సామగ్రిని శివశేఖర్ తల్లిదండ్రులు పంపిణీ చేశారు.

◆ **రైతులకు న్యాయం చేసేందుకు కృషి**

కొండాపూర్(సంగారెడ్డి): మల్కాపూర్ గ్రామ ప్రజలకు, రైతులకు న్యాయం చేసేందుకు కృషి చేస్తానని మల్కాపూర్ -1 ఎంపీటీసీ, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు విజయభాస్కర్ రెడ్డి పేర్కొన్నారు.

◆ **చెక్కు అందజేత**

ఝరాసంగం(జహీరాబాద్): మెదపల్లి గ్రామానికి చెందిన ఎల్గోయి రమేష్ కు ఎల్‌ఓసి చెక్కును జహీరాబాద్ ఎంపీ బీబీ పాటిల్ అందించారు. సర్పంచ్ పరమేశ్వర్ పాటిల్ తో కలిసి ఆయన చెక్కును బాధిత కుటుంబానికి అందించారు.

◆ **29 మందికి కోవిడ్ ర్యాపిడ్ టెస్టులు**

పటాన్‌చెరు టౌన్: పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో కరోనా నిర్ధారణ పరీక్షలు కొనసాగుతున్నాయి. గురువారం 29 మందికి కోవిడ్ ర్యాపిడ్ టెస్టులు నిర్వహించగా అందులో అందరికీ నెగెటివ్ వచ్చినట్లు వైద్యసిబ్బంది మనోహర్ తెలిపారు.

◆ **ముగ్గుల పోటీలు**

కొండాపూర్(సంగారెడ్డి): సంక్రాంతి పురస్కరించుకొని గణేష్ నగర్‌లోని సీపీఎం జిల్లా కార్యాలయం వద్ద జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బీరం మల్లేశం మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాణిక్యం జిల్లా కమిటీ సభ్యులు యాదవ రెడ్డి, బస్తీ మహిళలు అర్చన, శైలు, సుమిత్ర, వసంత, సుజాత, మమత, ప్రభావతి, పాల్గొన్నారు.

◆ **ఊరికి వెళ్తున్నారా...జరభద్రం**

రామచంద్రాపురం(పటాన్‌చెరు): సంక్రాంతి పండుగ సంబరాలను జరుపుకునేందుకు సొంత ఊర్లకు వెళ్లేవారికి సైబరాబాద్ పోలీసులు జరభద్రమంటూ సోషల్ మీడియాలో పలు సూచనలు చేస్తున్నారు. ఊరికి వెళ్లేవారు అవసరమైతే స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరుతున్నారు.

◆ **క్రీడలతో మానసికోల్లాసం**

సదాశివపేట రూరల్ (సంగారెడ్డి): క్రీడలు మానసిక ఉల్లాసానికి, శారీరక ఆరోగ్యానికి దోహదపడుతాయని రాష్ట్ర చేనేత సహకార అభివద్ధి సంస్థ చైర్మన్ చింతా ప్రభాకర్ అన్నారు. గురువారం నందికంది గ్రామంలో రాచర్ల విజయభాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న యునైటెడ్ క్రికెట్ లీగ్ టోర్నమెంట్‌ను ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్రికెట్ అసోసియేషన్ సెక్రెటరీ రాజేందర్ రెడ్డి, కోచ్ శ్రీనాథ్ రెడ్డి, గ్రామ సర్పంచ్‌లు కుందేన రాజు, పబ్బతి లక్ష్మారెడ్డి, ఉపసర్పంచ్ సునీల్, ఎంపీటీసీ సునీతసుధాకర్, మండల అధ్యక్షుడు పెద్దగొల్ల ఆంజనేయులు, నాయకులు ఆత్మకూర్ నాగేష్, పేట శ్రీనివాస్, పాల్గొన్నారు.

◆ **పీజేఆర్ సేవలు మరువలేనివి**

పటాన్‌చెరు టౌన్: పీజేఆర్ సేవలు మరువలేనివని ఓబీసీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ గౌడ్ అన్నారు. గురువారం పీజేఆర్ జయంతి పురస్కరించుకొని బీఎంఎస్ యూనియన్ సభ్యులతో చిట్కుల్ గ్రామ సమీపంలోని జీటీఎన్ పరిశ్రమ వద్ద విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు.

నీలం మధు ఆధ్వర్యంలో:

బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, చిట్కుల్ సర్పంచ్ నీలం మధు ముదిరాజ్ పీజేఆర్ విగ్రహానికి నివాళ్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ విష్ణు, వార్డు సభ్యులు దుర్గయ్య, శ్రీను, మురళీ, రాజు కుమార్, పాల్గొన్నారు.

◆ **'డబుల్‌బెడ్రూం ఇళ్ల నిర్మాణానికి సహకరిస్తున్నాం'**

జిన్నారం(పటాన్‌చెరు): డబుల్‌బెడ్రూం ఇళ్ల నిర్మాణానికి సహకరిస్తున్నామని కొడకంచి వార్డు సభ్యుడు పాతూరి లక్ష్మణ్‌రావు అన్నారు. ఇళ్ల నిర్మాణ విషయంలో పాలకవర్గం అక్రమాలకు పాల్పడుతుందని కొంత మంది ఆరోపించటం సరైంది కాదన్నారు.

గీతంలో ఘనంగా సంక్రాంతి వేడుకలు



సంక్రాంతి సంబరాల్లో విద్యార్థినులు

పటాన్‌చెరు టౌన్: హైదరాబాద్‌లోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో గురువారం ముందస్తుగా మకర సంక్రాంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో భాగంగా మధ్యాహ్న విందును ఏర్పాటు చేశారు. సంప్రదాయ దుస్తుల్లో వచ్చిన అధ్యాపకులు, సిబ్బందితో ప్రాంగణమంతా సందడిగా మారింది. ముగ్గులు, గాలిపటాల పోటీలు, పొంగలి చేయడం వంటివి అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ వేడుకలు అందరిలో ఉత్సాహాన్ని రెట్టింపు చేశాయి. అలాగే స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని జాతీయ యువజనోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు వివేకానందుడిపై తీసిన డాక్యుమెంటరీని ప్రదర్శించారు.

సేవా కార్యక్రమాలు అభినందనీయం



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

నారాయణఖేడ్: పూర్వ విద్యార్థులు సంఘంగా ఏర్పడి సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమని ఎమ్మెల్యే ఎం.భూపాల్‌రెడ్డి తెలిపారు. నారాయణఖేడ్‌లో 1983-84 ఎస్ఎస్‌సి బ్యాచ్‌కు చెందిన విద్యార్థులు మిత్ర సోషల్‌సర్వీస్ అసోసియేషన్‌గా ఏర్పడి ఆటల పోటీలు, సాంస్కృతిక పోటీలను నిర్వహించారు. పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు షెట్కార్ ఫంక్షన్‌హాల్లో గురువారం బహుమతుల ప్రదానోత్సవం చేపట్టారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి మాట్లాడుతూ తాము పుట్టి, చదువుకున్న ప్రాంతంపై మమకారంతో సేవా కార్యక్రమాలతో ముందుకు రావడం స్ఫూర్తిదాయకమన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ పరశురాం, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ విజయ్‌బుజ్జి, మిత్ర అసోసియేషన బాధ్యులు, కౌన్సిలర్ వివేకానంద్, కోటగిరి సత్యనారాయణ, లక్ష్మీనారాయణ, వెంకటేశం, ప్రభాకర్, రాంచెందర్, జీవన్‌రావు, సుధాకర్, శ్రీశైలం, మన్సూర్, వి.జి.లక్ష్మణ్, ఆర్.సంగారెడ్డి, శివ కుమార్ పాల్గొన్నారు.

సంపు నిర్మాణానికి సొంత స్థలం కేటాయింపు

నీలం మధు దాతృత్వం



సంపు నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న నీలం మధు

పటాన్‌చెరు టౌన్: బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, చిట్కుల్ గ్రామ సర్పంచ్ నీలం మధు మరోసారి తన దాతృత్వాన్ని చాటుకున్నారు. తన గ్రామ ప్రజల దాహార్తి తీర్చడం కోసం తన సొంత భూమి ప్రభుత్వానికి అప్పగించారు. వివరాల్లోకి వెళితే.. చిట్కుల్ గ్రామంలోని ఎస్సీ కాలనీలో కొంత కాలంగా తాగునీటి సమస్య ఏర్పడింది. ఈ సమస్య పరిష్కారానికి సంప్ హౌజ్ నిర్మాణం చేపట్టాల్సి ఉంటుందని అధికారులు సూచించారు. నీటి సంపు నిర్మాణానికి భూమి ప్రధాన సమస్యగా మారింది. దీంతో నీలం మధు ముదిరాజ్ 60 గజాల స్థలాన్ని సంపు నిర్మాణానికి అందించారు. ఆయన చూపించిన మంచితనానికి కాలనీ వాసులు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ విష్ణువర్ధన్ రెడ్డి, వార్డు సభ్యులు దుర్గయ్య, కృష్ణ, బుజాంగం, శ్రీను, మురళి, రాజ్ కుమార్, వెంకటేశ్, యాదగిరి, నర్సింగ్, ఆంజనేయులు, ఎంపీటీసీ నరేందర్ రెడ్డి, మాజీ ఎంపీపీ శ్రీశైలం, వి నారాయణ రెడ్డి, వెంకటేశ్, గోపాల్ పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే

ఝరాసంగం(జహీరాబాద్): ప్రజా సంక్షేమమే ప్రభుత్వ దేయమని జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్‌రావు అన్నారు. గురువారం ఝరాసంగం రైతు వేదికలో ప్రజా ప్రతినిధులతో కలిసి లబ్ధిదారులకు కల్యాణలక్ష్మీ, షాదీముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణలో సంక్షేమ పథకాలు అమలు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సీడీసీ చైర్మన్ ఉమాకాంత్ పాటిల్, తహసీల్దార్ శ్రీనివాస్, ఆలయ కమిటీ చైర్మన్ నీల వెంకటేశం, ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు జగదీశ్వర్, రజని ప్రియ సంతోష్ కుమార్ పాటిల్, రాజు, బసవరాజ్ పటేల్, పరమేశ్వర్ పాటిల్, అమర్ జిత్, శివరాజ్ పాటిల్, సంగయ్య, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి నర్సింలు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

'కంటి వెలుగును విజయవంతం చేయాలి'



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ పత్రి క్రిష్ణవేణి

వట్‌పల్లి(అందోల్): కంటి వెలుగును విజయవంతం చేయాలని ఎంపీపీ పత్రి క్రిష్ణవేణి అన్నారు. గురువారం వట్‌పల్లి రైతువేదికలో కంటి వెలుగుపై అధికారులు, ప్రజా ప్రతినిధులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కంటి సమస్యతో బాధపడుతున్న పేదలకు ఉచిత పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి కంటి అద్దాలను ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ జగదీశ్వర్, మండల స్పెషల్ ఆఫీసర్ ఫిరంగి, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షురాలు సురేఖ, ఎంపీఓ యూసుఫ్, తాలెల్మ పీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్ సత్యనారాయణ, సర్పంచ్ ఖయ్యూం, ఎంపీటీసీ ఫోరం అధ్యక్షుడు నర్సింలు, తదితరులు పాల్గొన్నారు.

కంగ్టి(నారాయణఖేడ్): కంటి సంబంధిత సమస్యలు ఉన్నవారందరికీ శస్త్రచికిత్సలు నిర్వహించాలని ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి పేర్కొన్నారు. కంగ్టిలోని ఎంపీపీ సమావేశ మందిరంలో గురువారం సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ చౌహాన్, ఎంఈఓ శంకర్, మండల రైతు సమన్వయకర్త కోట అంజనేయులు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఏస్కొ గంగారాం, వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

శ్మశానవాటిక స్థలం కబ్జా కాకుండా చర్యలు



ఉప తహసీల్దార్ విష్ణుకు వినతి పత్రం అందజేస్తున్న కులసంఘాల నాయకులు

సదాశివపేట(సంగారెడ్డి): ఊబచెరువు స్మశాన వాటిక స్థలం కబ్జా కాకుండ రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులు చర్యలు చేపట్టాలని వివిధ కుల సంఘాల నాయకులు గురువారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు. అనంతరం ఉప తహసీల్దార్ విష్ణుకి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కులసంఘాల నాయకులు గొరిల్లా విజయ్‌కుమార్, వినయ్, కొత్త పెంటయ్య, గోపాల్, పార్శంది రాములు, పెద్దగొల్ల రాజు, శివరాజ్, కొత్తగొల్ల రాజు మాట్లాడారు. పట్టణంలోని ఆయాకులస్తుల స్మశాన వాటిక స్థలాలు కబ్జా చేస్తున్నా అధికారులు ఎందుకు చర్యలు చేపట్టడం లేదని వారు అవేదన వ్యక్తం చేశారు. కులసంఘాల నిరసనకు సీపీఎం ఏరియా కార్యదర్శి ప్రవీణ్‌కుమార్ మద్దతు ప్రకటించారు.

టోర్నీలతో ప్రతిభ నిరూపించుకోవాలి : డీఎస్పీ



విజేతలకు కప్పును అందజేస్తున్న డీఎస్పీ రఘు తదితరులు

న్యాల్‌కల్(జహీరాబాద్): టోర్నీలతో ప్రతిభ నిరూపించుకునేందుకు క్రీడలు ఎంతగానో దోహద పడుతాయని జహీరాబాద్ డీఎస్పీ రఘు అన్నారు. గురువారం హద్నూర్ పోలీసుల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ టోర్నీని జహీరాబాద్ రూరల్ సీఐ వెంకటేశం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ప్రతిభావంతులైన క్రీడాకారులు ఉన్నారన్నారు. ఆటల్లో గెలుపోటములు సహజమన్నారు. ఈ కార్యక్రమంలో హద్నూర్, రాయికోడ్ ఎస్ఐలు వినయ్‌కుమార్, ఏడుకొండలు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం

సంగారెడ్డి టౌన్ : మెడ్వాన్ స్వచ్ఛంద సంస్థ సంగారెడ్డి కార్యాలయంలో పిల్లలకు చదువుకొనుటకు ఆర్థిక సాయం అందజేసినట్లు మెడ్వాన్ డైరెక్టర్ ఏ. మధుసూదన్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చైల్డ్ హెల్ప్ లైన్ 1098 కి సమాచారం వచ్చిన కేసులో ఆధారంగా తల్లి లేక తండ్రిని కోల్పోయిన పిల్లలకు మెడ్వాన్ సంస్థ, సెంట్ గ్యాబ్రేల్ సొసైటీ, విజయ్ చిత్ర ఫౌండేషన్ సహకారంతో 15 మంది విద్యార్థులకు ఆర్థిక సహాయం అంద చేశారన్నారు. చైల్డ్ లైన్ కో ఆర్డినేటర్ మెహజీబ్, హఫీజ్, స్వప్న పాల్గొన్నారు .

సర్పంచ్‌కు సన్మానం

జిన్నారం(పటాన్‌చెరు): అన్నారం ఇన్‌చార్జ్ సర్పంచ్‌గా బాధ్యతలు చేపట్టిన మురళిని కానుకుంట కేవీఎస్‌జీ యువసేన నాయకులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో యువకులు సుధాకర్, రాజు, రవి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా గూడెం మధుసూదన్ రెడ్డి జన్మదిన వేడుకలు



గూడెం మధు జన్మదిన వేడుకల్లో కార్పొరేటర్ మెట్టు కుమార్

పటాన్‌చెరు: అనునిత్యం అండగా నిలుస్తూ.. తమ కష్ట నష్టాల్లో పాలుపంచుకుంటున్న పటాన్‌చెరు ప్రజలకు తమ కుటుంబం ఎల్లప్పుడూ రుణపడి ఉంటుందని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి సోదరుడు, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గూడెం మధుసూదన్ రెడ్డి అన్నారు. గురువారం గూడెం మధుసూదన్ రెడ్డి జన్మదిన వేడుకలు అభిమానుల సమక్షంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు.